# షాక్ ట్రీట్‌మెంట్

ఎ.వి. శర్మ



భయం ముందు పుట్టి దాన్నంటి పెట్టుకుని వెనకాతలే తనూ పుట్టాడని చలపతికి మాంచి నమ్మకం.

"ఓరి పిరికి వెధవా..! ఒంటరిగా చీకటి పడ్డాక బజార్నంట తిరక్కు" చిన్నప్పుడే తల్లి తను పిరికివాడని కన్‌ఫర్మ్ చేసేసింది.

'మా వాడొట్టి భయస్తుడండీ... ఉత్త అర్భకపు వెధవ.'' హైస్కూల్లో కొచ్చాక కూడా తండ్రి తనని ఎవరికైనా అలానే పరిచయం చేసేవాడు.

సంగీతం మూత లాడుతూ వేస్నాల నెత్తి మీద డిప్పకాయలు వేసినా ఎదురు తిరిగి వద్దంటే తంతారేమోననే భయంతో మద్దెల వాయించుకుండని బుర్ర దించుకూర్చునేవాడు.

'కోతి బావకు పెళ్ళాంట— పిరికిమనిషికి పెళ్ళాంట'... అని చిన్నప్పుడే 'ఇది నీ పెళ్ళాంరా' అనేసుకున్న మరదలు పిల్ల సుబ్బలక్ష్మి ఎక్కాలాడేది.

కాబోలు... తను భయస్థుడు కాబోలు, అలానే వుండాలేమో అనేసుకుంటూనే గబగబా పెద్దవాడయిపోవడం మొదలుపెట్టాడు చలపతి. నట్టనడి మధ్యాహ్నం వడుస్తూంటే మనిషి నీడలా పొడుగ్గా 'భయం' చకచకా అతని కంటే ముందే పెరిగిపోయింది కాపోతే బుర్ర చురుకవడంతో తప్పకుండా టకటకా చదువుల మెట్లెక్కేశాడు. 'ఓర్నీ .. పిరికివెధవ్వయినా పిడుగువిరా.' లెక్కల మాష్టారు యస్సెస్సి పబ్లిక్ పరీక్షలో నూటికి మార్కు తెచ్చుకుంటే, నది కాలాలపాటిలాగే ఉండర్రా అని దీవించేశారు.

జూనియర్ కాలేజీలో చేరాక నీలవేణి, రాజ్యలక్ష్మి, కల్యాణి వీళ్ళు ముగ్గురూ తనని ఓ పట్టాన వదిలేవారు కాదు. అసలే తీసుకుంది సైన్సు గ్రూపేమో ప్రాక్టికల్స్‌లో యమ యాతన పడేవాడు. అంతకన్నా చులాగ్గా అరడజను మంది ఆడపిల్లల్ని ఏకబిగిన కవేయడం తేలికనుకున్నాడు ... ప్రపంచాన్ని పాదయాత్ర చేసెయ్యడం సులువనుకున్నాడు. ఆ ముగ్గురి ముందూ వెధవది ఆఫ్టరాల్ క్లోరోఫాం ఇచ్చిన ఓ కప్పపిల్లని కొయ్యలేకపోవడం డాం ఇన్సల్టింగ్‌గా ఫీలయ్యాడు. తన శీలాన్ని శంకించి, ఘనమైన వ్యక్తిత్వాన్ని దెబ్బ కొట్టినంత వలవల్లాడిపోయాడు. అయినా ఏం చేయాలో తోచలేదు. దాంతో రెండేళ్ళూ కాలేజీలో 'ఏక్ నిరంజన్' అనే బిరుదు మోసుకుంటూ 'నన్నంటుకోకు' అన్నట్టు గడిపేశాడు.

తను డిగ్రీలో కొచ్చేసరికి సుబ్బలక్ష్మి పైటలేసింది. ఆ వేసవి సెలవుల్లో వచ్చేసరికి గుమ్మటంలా, ముద్దబంతి పువ్వులా ముద్దుముద్దుగా 'బావా' అనేసింది తీయగా చూస్తూ.

'బాబోయ్' అనుకున్నాడు.

ఓ సాయంత్రం— ఒంటరివేళ డాబా మీద సన్నజాజులు ఘుప్పుమంటూంటే జడకుచ్చుల్ని వయ్యారంగా ఊపుకుంటూ 'నన్ను సినిమాకి తీసుకెళ్ళవా బావా' అన్న క్షణాన చలపతి గుండెల్లో రైలు బళ్ళు సూపర్ ఫాస్ట్‌గా పరిగెట్టేసేయ్.

'అబ్బే .. ఎవరైనా చూస్తే' అన్నాడు బెరుగ్గా.

అంతే — అలంకరించుకుని బోల్డు ప్రేమగా వచ్చేసిన సుబ్బలక్ష్మి పురుగును చూసినట్టు లుక్కు విసిరింది 'హు' అనేసింది. 'దద్దమ్మా' అన్న ఎక్స్‌ప్రెషన్ ఓటి వదిలి విసవిసా వెళ్ళిపోయింది 'హరి భగవంతుడా' అని ఊపిరి పీల్చుకున్నాడు.

సెలవులు నెల్లాళ్ళూ సుబ్బలక్ష్మికి ఒంటరిగా చిక్కకుండా యమ యాతన పడి తప్పించుకున్నాడు.

సరిగ్గా ముఫ్ఫయ్యో రోజున రైలెక్కి హాస్టల్లో పడ్డాడు.

చిన్న ప్రవాహంలోంచి కప్పపిల్ల పెద్ద చెరువులో పడ్డట్టయింది. చుట్టూ రంగు రంగుల రబ్బరు బొమ్మల్లా అమ్మాయిలు "హాయ్ హాయ్" అనుకుంటూంటే ''-య్

జయ్...ఓంత బరితెగించేసి పోతున్నార్సుటీ" అనేనుకుని గుండెమీద అమాంతంగా చేయేసుకున్నాడు.

ఓ పూట కాలేజీలించి వస్తూంటే వలిని మ్యుత్రిలా ఊగుతూ వచ్చి, భుజంమీద


## షాక్ ట్రీట్ మెంట్

చెయ్యేసి చొరవగా 'నాతో పిక్చర్ కొస్తావా' అనడిగేసరికి వణికిపోయాడు పిట్టలా. చెట్టు చాటునించి అమ్మాయిలూ, అబ్బాయిలూ

ఫక్కుమని ఫొల్లుమంటే చలపతిలో 'భయంగాడు' బిక్క మొగమేసి గొల్లుమన్నాడు.

అలా —

కాలేజీ అంతా "దద్దోజనం" "శుంఠా



రావు' వగైరా బిరుదుల్ని ధారావత్యంచేస్తే గుప్‌చుప్‌గా కాలాన్ని నెట్టేసి పుస్తకాల్లో విడా పిడా కుసీ పట్టేసి డిగ్రీపాసయ్యాడు.

ఆ తర్వాత యూనివర్సిటీలో మా చదివే 'చలపతి అనే కోన్‌కిస్కా' ఎవడో క్లాస్‌మేట్స్‌కే తెలిసినంత 'సైలెంట్ ఫెలో'లా సాగించేసి ఇక ఆ రెండేళ్ళ అనుభవం చాలనిపించేసి ఉద్యోగం వేటలో పడ్డాడు. 'యమ్మే చదివి ఆఖరికి యల్డీసీ ఉద్యోగం అఘోరిస్తావటా పీనుగా' అని తండ్రి కూకలేశాడు 'లెక్చరర్ ఉద్యోగం వెలగబెట్టి ఏడవలేని వాడికి యమ్మే యెందుకంటూ యమ్మే-' మావయ్య ఎద్దేవా చేశాడు. నీలాంటి అర్భకుడికి నాకూతుర్నివ్వనన్నాడు. ధాం ధూంలాడి బండకేశాడు. అమ్మ కళ్ళ నీళ్ళెట్టుకుంది— "ఓరి పిరికి సన్నాసీ నీలా రా?" అంటూ.

'హతోస్మి' అనుకున్నాడు. అంతా తనని పిరికాడనేసరికి మంటెక్కిపోయింది. ధడ్ ధడ్ లాడించేస్తూ సాహసాలు చేసెయ్యాలనుకున్నాడు. నడిరోడ్డు మీదే ఏ బక్క బ్యాటీదో కొంగుపట్టుకు లాగేయాలనుకున్నాడు. ఏ క్రికెట్ గ్రౌండ్లోనో నేర్చేసుకుని నాంపియన్లో సెంచరీలు కొట్టేయాలనుకున్నాడు.

రూంలో దిండుని గాల్లో విగరేసి 'గిఫాఫ్' మని చేతిని కత్తిలా బిగించి తనని బ్రూస్లీ అనుకున్నాడు. కాని రోడ్డుమీద కొచ్చేసరికి 'నిను వీడని నీడను నేనే' అని భయంగాడు వెంటపడేవాడు. దాంతో గాలి తీసిన బెలూన్‌లా ఆవేశం కాస్తా తుస్సున చల్లారిపోయేది. తను భయస్తుణ్ణని పూర్తిగా ఓ రోజు నిర్ధారణ కొచ్చేశాడు చలపతి

ఆ రోజు—

సంజె చీకట్లు కమ్మే వేళ, డాబా మీద పేము కుర్చీలో తిరిగ్గా వెనక్కివాలి వార పత్రికేదో పఠించేస్తున్న వాడల్లా విధిగేటు చప్పుడికి కళ్ళజోడులోంచి తలెత్తాడు.

గుర్రబ్బండి దిగిన సుబ్బలక్ష్మి గునగునా నడుస్తూ లోపలి కొస్తూంటే ఆ వెనకే అత్తయ్యా, మావయ్యా చిర్నవ్వుల్ని దారి పొడుగూతా పారబోస్తూ వచ్చి అమ్మని పలకరిస్తున్నారు.

దభేల్మని గుండెల్లో రాయి పడ్డట్టు, స్కైలాబ్ నెత్తిమీద రపీమని బ్రద్దలైనట్టు, పై ఆఫీసరో తిడితే యల్డీసీ ఉద్యోగి బిక్కమొగం వేసుకొచ్చినట్టు, పెళ్ళాం కొట్టిన మొగుడిలా— అలా రకరకాల ఉపమానాలన్నిట్నీ ఏకంగా కలిపేసి అరవ అవియలూ, ఉగాది పచ్చడీ కలిపి కాక్‌టైల్ చేసేసినట్టు బెంబేలెత్తి పోయాడు.

'భగవంతుడా' అని ఆకాశానికేసి చేతులు చాచి కళ్ళు మూసుకు నిలబడ్డాడు.

"అబ్బా... ఎంత ప్రేమ... చాలా ధైర్యం అబ్బిందే.. కనిపించగానే ఏకంగా చేతులే చాచేస్తున్నావ్..."

సుబ్బలక్ష్మి పైకొచ్చి పలకరించే సరికి తన చేతుల్ని గభాల్న దించేసుకుని, తత్తరపడి బిత్తరోయి నిల్చున్నాడు

కత్తెరంటి కళ్ళని కసుక్కు కసుక్కు మనిపిస్తూ, జ్యోతీలక్ష్మికి జూనియర్‌లా వయ్యారాలొలికిస్తూ వచ్చి కుర్చీలో తనని కూలేసి, హాండిల్ మీద తను వాలి గోముగా జుట్టు చెరిపేసి "ముహూర్తాలు పెట్టుకోడానికి వచ్చాం... పెళ్ళికి... నీతో కాదులే..." అనేసి బాంబు పేల్చి తూనీగలా తుర్రుమంది.

పడబోయిన స్కైలాబ్‌ని అరచేతో అడ్డేసిన ధీరుడిలా మహానందపడి పోయాడు చలపాయ్ ఉరఫ్ చలపతి!

"సుబ్బలక్ష్మికి పెళ్ళి... కానీ తనుకాదు మొగుడు"— ఇంతకన్నా హేపీ న్యూసేముంటుంది!

—భోజనాలయ్యాక వాళ్ళకి పెరట్లో పక్కలు వేసింది అమ్మ. తను మంచినీళ్ళు తాగడానికి వెళ్ళినప్పుడు ఒంటరిగా పట్టుకుని కళ్ళనీళ్ళు పెట్టుకుని—"విశేషంలాంటి పిల్ల. వరస్నైన సంబంధం... దేవికైనా కలిసిరావాలి— ఇంతకీ నీ ముఖానికా అదృష్టం రాసిపెట్టి ఏడిస్తేనా"—జీరువ ముక్కచీది మెత్తగా చివాట్లేట్టింది అమ్మ.

తనేం తప్పు చేశాడో తెలీక, సుబ్బలక్ష్మి తన నొద్దనడంలో తన దోషమేమిటో అసలర్థంగాక, గ్లాసెడు నీళ్ళని గభాల్న మింగేయబోయి కొరబోయి ఉక్కిరిబిక్కిరైతే మళ్ళీ తల్లి "పిచ్చి సన్యాసీ" అని మెల్లగా గొణిగింది.

అక్కణ్ణించి తన గదిలోకెళ్ళి తలగడలో మొహం దాచుకుని 'ప్రపంచంలో బాధలన్నీ నావే'- అన్న శ్రీశ్రీకి జూనియర్‌లా ముఖం పెట్టాడు.

చీకట్లో నక్షత్రాల మీద లాంతరు వెలవెల పోతూ రెపరెప లాడుతోంది. పైకి... క్రిందికి పైకి- విడతెగని ఆలోచన్లు.. తను సుబ్బలక్ష్మికి తగడా లేక సుబ్బలక్ష్మే తనకు నప్పదా?- ప్రశ్న వేసుకునేంతలోనే తెలుగు సిన్మాలో శోభనం సీన్లో హీరోయిన్‌లా తెల్ల చీరొటి కట్టేసుకుని, మీరి తెల్లగా బుట్టెడు పూలు తల్లో పెట్టేసుకుని, ఎర్రని పెదాల మధ్య తాంబూలాన్ని నమిలేస్తూ అమాంతం వచ్చేసి, తలుపు



దగ్గరగా వేసేసి ఏకంగా వచ్చి చలపతి పక్కలో కూర్చుంది- అచ్చం ఒగుడి పక్కలో పెళ్ళాంలా !

దాంతో మరింత గాభరా పడిపోయి వెనక్కి జరిగాడు.

మరింతగా కుక్కి మంచంలో వీపుని చలపతి వగముకి తాకిస్తూ, సరున అటు తిరిగి ఛాతీమీద చేతులేసి కళ్ళల్లోకి 'అదోలా' చూసింది.

ఇదేంటో అర్థమైతే అనేదన్నా అయితే కొంప మునుగుతుందన్న భయంతో 'అమ్మో వాళ్ళు' అన్నాడు.

"ఏంకాదు... అంతా కబురలో మునిగారు..." అనేసి ఇంకాస్త చొరవగా ముఖానికి ముఖం దగ్గరగా పెట్టేసింది.

పైటకొంగు ఈగోల మధ్య సెనోత్తినెందుకడ్డం అన్నట్టు అరనిముషం ముందే జారి నడుం కింద్దకి పాకింది.

పదహారేళ్ళ పడుచుపిల్ల అలా కవ్వించేసరికి, పాతికలోకొస్తూన్న కోడె వయసు కుర్రాడుగా వరి- కాస్త వేడి పుట్టింది. ఏదేదో చేద్దామనిపించింది. ఏం చేయటోగ్గా ఒళ్ళంతా వంకరు తిరిగి పోతోంది. ముఖం మీద వెచ్చగా మరదలపిల శ్వాస.. చేతులు భుజాలచట్టూ బిగుసుకోబోయే పాముకాటు తిన్న కుర్రకున అగాడు !

"ముహూర్తాలు పెట్టుకోవడానికి..." ఇందాకటి సుబ్బలక్ష్మి మాట 'పాపంస్మి' అని హెచ్చరించేసినట్లు. చిన్నప్పుడు జీళ్ళు తిని, గాలిపటాలెగరేసి, కాసెగ్గొట్టి దార్లో మాష్టారు పట్టుకుని చితక్కొట్టేసి నప్పటిలా వణుకు. తాయెత్తులు సాయిబు తాగుబోతు కళలా వీరజీరలో 'పాపభీతి' వణికించేసింది.

సుబ్బలక్ష్మి వెచ్చగా కమ్ముకుంటూంటే ప్రహాఖ్యానికి ఏకలవ్యుడిలా గభాల్న లేచి, మంచందిగి దూరంగా జరిగి 'సారీ' అన్నాడు.

తలెత్తి 'నిన్ను మింగేస్తారా వెధవాయా' అంటూన్న రాక్షసిలా ఇంతలేసి కళ్ళని అంతలేసి చేసేసి, వాటినిండా ఎర జీరల్ని గుప్పించేస్తూ వచ్చి కాలర్ పుచ్చుకుని కళ్ళల్లో కళ్ళు పెట్టి చురుక్కుమనిపించి వెళ్ళిపోయింది.

తక్షణమే కూజాలోంచి నాలుగ్గ్లాసుల నీళ్ళని గడగడలాడించేసి, ఊపిరి పీల్చి, చెమటు తుడుచుకుని, మంచం మధ్యన కూలబడి



గుండెమీద చెయ్యేసుకున్నాడు. అమ్మమ్మ... హమ్మమ్మమ్మ...ఎంతమాటంది ?

"నువ్వు మగాడివి కావూ"ట !

కాడూ !!

తను అచ్చంగా అసలైన సిసలైన మగాడో కాదో తేలేసుకుని, ఓ రాత్రంతా జాగరం చేసి, సుబ్బలక్ష్మిని ఒంటరిగా కలిసి ఏదేం మాట్లాడేసేలో, మరేం చేసేసి పారేయాలో నిర్ణయించుకునేసరికి వారం పట్టింది.

ఈలోగా సుబ్బలక్ష్మికి ఆ ఊళ్ళోనే నాగరాజారావుతో పెళ్ళి నిశ్చయమైపోయి శుభలేఖలు ముస్తాబై తయారై వచ్చేసినయ్.

## ఆత్మీయత

నా రూపం లోని...
ఈ దోమల్ని,
నలుల్ని చూస్తుంటే...
నా ఆత్మీయుల్ని
చూస్తున్నట్లనిపిస్తోంది...
ఎందుకో తెలుసా !...
వాటిల్లోనూ...
నా రక్తమే కదా...
ప్రవహించేది

— రాజిడి నరోత్తమ్ రెడ్డి

"మగపెళ్ళివారి తరపున వస్తావా- ఆడపెళ్ళివారి వయిపా?" వెడ్డింగ్ కార్డ్ యిస్తూ సుబ్బలక్ష్మి జోక్ కట్ వేస్తూంటే 'ఆడాళ వైపు కూచో -మగాళ్ళ వైపు వద్దు' అన్నంతగ బాధపడి పోయాడు.

అరిగిపోయిన రికార్డులా ముసలి బ్రాహ్మడి గొంతు గరగరలాడి మాంగల్యం తంతునానేన - అంటూంటే, గుండెల్నెవరో ఫెడీల్మని తంతున్నట్టు విలవిల్లాడిపోయాడు.

చదివింపులయ్యాయి ఓ వందరూపాయల నోటు ఇచ్చాడు కవర్లో పెట్టి - విప్పి చూసి వరదా అట్టిపెట్టేసుకుని ఖాళీకవర్ని చేతిలో పెట్టేసి మళ్ళీ 'అదోలా' నవ్వింది.

ఛ... తను పనికిరాడు... ఉత్త ఫూల్... వాళ్ళు కాపురానికెళ్తూంటే ముస్తాబుల్ని చూసి దిగాలు పడ్డాడు.

బయటికే రాబుద్ధికాక గదిలోనే ఉండిపోయాడు, వాళ్ళంతా వెళ్ళేప్పటికి. అంతా బయల్దేరుతూంటే మేడమీదున్న గదిలోకి వచ్చి కాళ్ళకి దణ్ణం పెట్టింది సుబ్బలక్ష్మి.

తను సొంతం చేసుకోవాల్సిన ప్రాపర్టీని ఎవడో దోచుకుపోతున్నాడు రాజాలా ... జీవితంలో మొదటిసారిగా చలపతికి ఏడుపొచ్చింది.

కళ్ళు తుడిచి దగ్గరగా ఒక్కసారి లాక్కుని చంటిపిల్లాడిలా నుదుటి మీద ముద్దు పెట్టుకుంది.

"నాలాంటి దానికి నీలాంటి వాడు మాటవడు అయినా నీలాంటి మెతకమనిషి నాలాంటి పెంకి ఘటాన్ని భరించలేడు. ఆరోజు అంత దగ్గరగా వచ్చినా చొరవ చేయలేకపోయావు. కనీసం ఆఖరిసారి ఇప్పుడైనా దగ్గరగా లాక్కుని ముద్దు పెట్టుకునే ధైర్యమూ లేదు నీలో... ప్రేమని కాస్తంతన్నా చొరవచేసి ... వ్... విన్నావే ఆడది ప్రేమిస్తుంది రావా..." అనేసి గబగబా వెళ్ళిపోయింది.

ఒంటరిగ పక్కమీద బోర్లాపడి బావురుమన్నాడు.

-సుబ్బలక్ష్మి కాపురానికెళ్ళిన మర్నాటి నుంచీ అమ్మ తనని రాత్రింబవళ్ళు పోరిపోరి పెళ్ళి సంబంధాల వేట సాగించింది.

వారానికో పిల్ల- ఎవరూ వచ్చరే!

కట్నాల వేలంపాట- నాన్నకి చాలవే!!

ఈలోగా తనకి బ్యాంకిలో ఉద్యోగమొచ్చింది. దాంట్లో వెంటనే చేరిపోయాడు.

'నీ భయాన్ని పోగొట్టుకో నాయ్- లక్షణంగా పైకొస్తావ్' పాత ఆఫీసులో ఫేర్‌వెల్ పార్టీలో అంతా గ్రీట్ చేస్తూ అన్నారు.

-అప్పటికి బ్యాంక్‌లో చేరి నెల దాటింది. కేషియరు ఉద్యోగం ... చేతుల మీద గెంతులేసే పచ్చనోట్లు చూస్తూంటే గుండె గుబగుబలాడేది. అయినా ఆనెల్లాళ్ళలోనూ నాలుగుసార్లు వచ్చి, వచ్చిన ప్రతిసారీ తన వైపు 'అదోలా' చూసి వెళ్ళే ఒకావిడ రూపం బలేభలేగా అన్పించింది.

ఆత్రేయగారి లాంగ్వేజ్‌లోలా అది, ఇది, అదోలా, భలే లాంటి అర్థాలేవో తొలిసారి చెలపాయి గుండెల్లో షహనాయి మోగించాయి.

రోజురోజుకి ఆవిడ వచ్చే ఫ్రీక్వెన్సీ రోజు కోసం నిరీక్షణ పెరిగిపోయేది. సరిగ్గా

(44 వ పేజీ చూడండి)



# వంటలు

## వేరుశనగపప్పుతో హల్వా

దీనికి కావలసిన సామానులు :— పావు కిలో వేరుశనగపప్పు, పావుకిలో పంచదార, పావుశేరు పాలు, పావుకిలోలో సగం నెయ్యి.

చేసే విధానం : వేరుశెనగపప్పు నేయిం చాలి వేయించాక వాటి తొక్కతీసి రోట్లో వేసి దంచాలి దంచిన తరువాత పావుశేరు పాలు కొంచెంగా పోసుకుంటూ మెత్తగా రుబ్బాలి. రుబ్బిన దానిని గిన్నెలోకి తీసుకుని అందులో పావుకిలో పంచదార, రుబ్బినప్పుడు వెయ్యగా మిగిలిన పాలూ వేసి గరిటతో కలిపి. ఒక్కపక్క ఉంచుకుని, స్టౌమీద తిన్నె పెట్టి కొంచెం నెయ్యి వేసి, బాగా మరిగాక రుబ్బుకున్న ముద్దను తీసి అందులో వేసి అడుగు అంటకుండా కలపాలి కొంచెం సేపటికి ఈ ముద్ద ఉడుకుతుంది. అప్పుడు మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. ఇలా కొంతసేపు ఉడికిన తరువాత కావాలంటే నెయ్యి వేసుకోవచ్చు. లేకపోతే లేదు కొంచెం నెయ్యి చేతికి రాసుకుని హల్వా పట్టుక చూస్తే ఉండలా అవుతుంది అప్పుడు క్రిందికిదించి పళ్ళేనికి నెయ్యరాసి దానిలో పొయ్యాలి. దీనిని స్పూన్‌తో తీసుకు తింటానికి బాగుంటుంది.

— సీతాత్యాగరాజ్

## మెంతి పొట్లకాయ

కావలసిన వస్తువులు : పొట్లకాయలు— రెండు ( పెదవి) ఉల్లిపాయలు— చటాకు, బంగాళదుంపలు – పావుకిలో, పచ్చిమిరప కాయలు—½చటాకు, అల్లం— చిన్నముక్క, పసుపు-చిటికెడు, ఆవాలు లేక మెంతులు— చిటికెడు (+స్పూన్), ఉప్పు-సరిపడేంత, నిమ్మకాయ అరచెక్క, శనగపిండి-గరి టెడు, నీళ్ళు - రెండు పెద్దగ్లాసులు, నూని— పెద్దగరిటెడు.

ముందుగా పొట్లకాయలు శుభ్రంగా కడిగి, సగానికి తరిగి, సగం ఉడికేవరకు పొయ్యమీద ఉంచాలి. దానిలో కొంచెం ఉప్పు వేయాలి బంగాళదుంపలు ఉడికించి, తొక్కలుతీసి, ముక్కలుగా తరగాలి కొంచెం నెయ్యకాచి, ఆవాలు లేక మెంతులు వేయాలి. అవి చిటపటమని పేలిన తర్వాత మిరప కాయలు, ఉల్లిపాయలు, అల్లం, పసుపు, బంగాళదుంపలు, ఉప్పువేసి బాగ కలియ బెట్టాలి. నిమ్మరసంవేసి, మళ్ళీ కలిపి దించాలి పొట్లకాయముక్కల్లో, బంగాళ దుంపతో చేసిన ముద్దని కూరాలి శనగ పిండి ఉప్పునీళతో పల్చనిపిండి తయారు చేసి, ఈ ముక్కలు అందులో ముంచి నూనిలో ఎర్రగా వేయించాలి.

పి. సుధారాణి.

---

## షాక్ ట్రీట్‌మెంట్

(16 వ పేజి తరువాయి)

ప్రతి శుక్రవారం తలంటుకుని లక్ష్మీదేవిలా వచ్చేసి, నవ్వుతూ రంజన్‌గా వందరూపా యలు డిపాజిట్ వేసేది.

ఆరోజూ— ఎదురుచూస్తుంటే వచ్చి యధాప్రకారం వందా డిపాజిట్ చేసేసి, ఓ కవరు తీసి చేతిలో పెట్టింది

బర్త్‌డేపార్టీకి ఇన్విటేషను. స్వయంగా ఆహ్వానం! నమ్మలేక కళ్ళు నులుము కున్నాడు. మళ్ళీ కళ్ళు మూసి తెరిచేసరికి ఆమె అక్కడలేదు!

ఆమె వదిలిన నవ్వు ఇంకా గాల్లో తెల్లిగా వేళ్ళాడతోంది!

మర్నాడు రోజా కన్నా శుభ్రంగా తయా రయ్యాడు. తలంటుకుని హెయిరాయిల్‌ని ఘుమ ఘుమ లాడించాడు. ఇస్త్రీ చేసిన తెల్ల చొక్కా పేంటూ సింగారించాడు.

బయల్దేరుతుంటే తల్లి వెనకనించి అంటోంది— "చిదిమి దీపం పెట్టుకోదగ్గ మెతకవాడు నా బిడ్డ... ఏనాటికైనా వీడినో దేవతలాంటి లక్షణమైన పిల్ల వరించకపోదా!"

కరుణించబోయే దేవత కోసం ఏం కొనలా అని ఆలోచిస్తూ వీధిన పడ్డాడు. పూల మార్కెట్ పక్కనించి పోతోంటే ఎవరో అమ్మ "గులాబీపూలు పావలాకి అయిదో" అని అరుస్తుంటే, ఓ పావలాని కొని అన్నిటి కాడల్ని గుత్తిగాచేసి పట్టుకుని ఆవిడ ఆలోచన్లో పడి బహుమానం సంగతే మరిచేసి సరాసరి అడ్రసు ప్రకారం ఇంటికెళ్ళాడు.

గుమ్మంలో నేనవ్వుతూ ఎదురైందిఆవిడ! చిన్నయిల్లు... ముచ్చటగా మూడే గదులు ... చుట్టూ చిన్న చిన్న పూల కుండీలు ...

సింప్లిసిటీకి అద్దం పట్టేలా ఉంది— ఆ ఇల్లు!

"రండి .. వస్తారో లేదో అనే చూస్తు న్నాను—" అదోలా చూసింది. తబ్బిబ్బయి పోయి తను ఏ ప్రెజెంటూ తేలేదని గుర్తొచ్చి, బస్సెక్కాక పర్సు మర్చిపోయిన వాడిలా బిత్తరపోయాడు

"ఐసీ ... మీకు రోజెస్ ఇష్టమా ... నా బర్త్‌డే కానుకా" అని చెయ్యి సాచింది.

"హమ్మయ్య" అనుకుని ఊపిరి పీలుస్తూ 'మరే' అని ఓ సిల్లీ స్మైల్ విసిరి పూలందించాడు భద్రంగా తీసి ఎదురుగా టేబుల్ మీదున్న పూలకుండీలో అమర్చి తనకేసి పరీక్షగా చూసింది.

ఇదేంటి – ఈవిడ తల్లో పెట్టుకో దేంటీ ఖర్మ—అయినా పార్టీ సందడీ ఎదీ లేనట్టుందే ...

తన గుండెని అదుపుచేసుకుని కెలికేసి, చదివేసి తిరగేసినట్టు, "ఎవరూ లేరనా – మిమ్మల్నొక్కర్నే పిలిచాను" అంటూ లోపలికెళ్ళి ప్లేట్లో స్వీట్ తెచ్చింది

తిన్నాడు ... నోటమ్మాట లేదు ... మాట్లాడాలి ..యూ ఫూల్ అందమైన అమ్మాయి... ఒంటరిగ .. సుబ్బలక్ష్మి మాటలు గుర్తొచ్చినయ్ ... ధైర్యం చేయాలి .. గో ఎహెడ్—ధైర్యం చెప్పు కున్నాడు లోలోనే.

"మీరూ తినుకోండి ..." ప్లేట్లో జిలేబీలన్నిట్నీ తను తినేసి ఆఖరిది ప్లేట్లో మిగిలాక అన్నాడు. అప్పుడు గమనించి నాలిక్కరుచుకున్నాడు. అది చూసి నవ్వేసి 'ఫిఫ్టీ-ఫిఫ్టీ' అని తుంచి చేతిలో పెట్టింది.

తినడానికి నోట్లో పెట్టుకోబోతూంటే "ఇష్టమేనా మీకు నాతో ఫిఫ్టీ ఫిఫ్టీ" అంది నెమ్మదిగా.

అమాంతం గాల్లో కెగిరి ఆకాశాన్ని గుప్పిటితో గుద్దేసి, చుక్కల కన్నెల్నో క్కొక్క దానికి వందేసి ముద్దులు పెట్టా లన్పించింది చలపతికి.

ఎదురుగా నాత్రం, పిచ్చిగా అచ్చం శోభనం పెళ్ళి కూతుర్లా తలొంచుకుని కళ్ళెత్తాగు.

కళ్ళ జంట కలిసి తళుక్ మంది!

* * *

"యమ్మే సైకాలజీ లెక్చరర్ నీకు పెళ్ళాలేంటిరా" నాన్న గోల పెట్టాడు.

'అది నిన్ను కొంగున కట్టి ఒడను చేతి చిటికెన వేలితో ఆడిస్తుందిరా పిచ్చి సన్యాసీ'' తల్లి గావురు మంది.

ఫ్రెండ్సు ఆలోచించమన్నారు : చుట్టు పక్కల వాళ్ళు నవ్వుకున్నారు.

ఏమైతేనేం —

యమ్మే సైకాలజీ చదివి లెక్చరు ద్యోగం చేస్తున్న సుహాసినిని చలపతి పెళ్ళి చేసుకున్నాడు. కాదు సుహాసినే చలపతిని కట్టుకుంది అన్నవాళ్ళూ లేకపోలేదు — అయినా ఆ మాటలు పట్టించుకునే మూడ్‌లో లేడు చలపతి.

కేర్ జాట్ అనుకున్నాడు.

దేర్ ఫర్ ది డైమండ్ అనేసుకున్నాడు.

ఏకంగా సుహాసినికి మొగుడై పోయాడు.

"మూడ్నెల్లు కాపరం ముచ్చటగా సాగించినా నీలో భయం చావలేదేంరా—'' ఓ రోజు కొలీగ్ బార్‌కి వెళ్దామంటే రానన్నాడని పదిమందిలో జోక్ చేశాడు.

ఆ మాట విన్న పూట మాత్రం తను నిజంగానే ఇంకా భయస్తుడిలానే ఉన్నానేమో అనుకున్నాడు.

ఆ రాత్రి సుహాసినిని దగ్గరకు తీసుకుంటూ "బార్‌కి వెళ్ళకపోతే భయస్తుడన్నట్టా'' అవడిగాడు అమాయకపు మొహం పెట్టి.

సంగతంతా వినేసి, పరిస్థితి అర్థమై పోయి, భర్త తలని గుండెల్లోకి లాక్కుని "ఏం కాదు'' అంది నమ్మకంగా.

గోడమీద బల్లి కదుల్తుంటే చీకటి నీడల మధ్య ఏదో ఆలోచించింది సీరియస్‌గా.

"నువ్వూ నన్ను భయస్తుడివను కుంటావా—'' అనే భర్తకి ఏం జవాబివ్వాలో తోచలేదు.

# షాక్ ట్రీట్‌మెంట్

జవాబుగా దుప్పటి నిండా ముసుగు కప్పేసింది.

* * *

మునిమాపువేళ, తెలుపు నలుపుల చీకట్లు కౌగలించుకుంటూంటే . జనంలేని సందులోంచి నడుస్తున్న చలపతి తక్కున కాళ్ళముందు కత్తితో కొట్టినట్టు ఆగాడు.

పక్కనే పొదలచాటు నుంచి ఆక్రందన. కీచుమంటూ 'గీ' పెడుతూన్న ఆడగొంతు ...బంగారు...ఉండుండి అరుపు.

చలపతి ఒళ్ళంతా నిముషంలో చెమట్లు పట్టేసింది. ఏంచేయాలి తను... ఎవరో దుర్మార్గులు... ఆడపిల్లని... ఏంచేస్తున్నారో ఛీ...

క్షణంపాటు మనసు గుబగుబలాడింది— గుండె పీచు పీచు మంది. వాళ్ళెంత మందున్నారో.. తన బుర్ర బద్దలు కొడితే ...ఏమైతే అయిందని ముందుకురికాడు.

పొద్దల్ని దూసుకు వెళ్ళిన వాడల్లా మాడు పగిలినట్టు ఆగిపోయాడు.

ఎదురుగా, నేలమీద పొర్లాడుతూ సుహాసిని. బలవంతంచేస్తూ ఇద్దరు రౌడీలు, పక్కనే మరోయిద్దరు ఆడాళ్ళు! చలపతిలో 'మరోమనిషి' గభాల్నలేచి ఫెడీల్ మన్నాడు. తనేమైపోతున్నాడో తెలీదు ధడాల్ ధడాల్... తల పగిలిపోయిందా, ఒళ్ళు ముక్కలై పోతోందా.

నిముషం గడిచేసరికి నలుగురూ జారు కున్నారు లేచి సుహాసినిని దగ్గరకు తీసుకున్నాడు.

గొల్లున ఏడుస్తుంటే, ఓదారుస్తూ — "ఊరుకో. నేనుండగా ఈ ప్రపంచంలో నిన్నెవడూ ఏమీచేయలేడు'' వెక్కుతూన్న సుహాసినిని మరింతగా గుండెల్లోకి తీసుకున్నాడు పసిపిల్లలా.

ఆ క్షణాన ప్రపంచాన్ని గుద్దేసినంత ఆనందం; విశ్వాన్ని జయించిన సంతోషం కలిగాయి చలపతికి!

* * *

"అబ్బ...త్వరగా తెమలండి.''

అద్దంముందు ఆఖరుసారిగా అరవయ్యారో మారు తల దువ్వుకుంటూన్న చలపతి పని ఆపకుండానే "నా తలకట్టెంత తీపికట్టో — మగాణ్ణనుకున్నావా మహాకానా'' అనేసి మళ్ళీ పన్లో మునిగి పోయాడు.

చోద్యం చూస్తున్నట్టు బుగ్గన చెయ్యేసుకుని నిలబడిపోయింది సుహాసిని. ఈ వారం రోజులుగా ఆ సంఘటన తర్వాత చలపతి ఏటూ జడ్ మారి పోయాడు. ఇది వరకటిలా పడుకునే ముందు మంచం నీడని వింతగా చూట్టం లేదు రాత్రిళ్ళు. మగాడి మొగుడు తనం చూపిస్తూ తనని అచ్చం పెళ్ళాంగా ట్రీట్ చేస్తూ అధారిటీ చెలాయిస్తున్నాడు.

అరగంట ముస్తాబయ్యాక "ఈ హీరో గారంటే ఏమనుకున్నావోయ్ ఖబడ్దార్ .'' అనేసి బుగ్గన చిటికేసి రిక్షా మాట్లాడేడు.

థియేటర్లో టికెట్లు తెచ్చేసరికి సుహాసిని ఎవరో ఇద్దరు మగాళ్ళతో మాట్లాడుతోంది.

అల్లంత దూరాన్నుంచే వాళ్ళని గుర్తుపట్టేసిన చలపతి అమాంతం వాళ్ళమీద కలబడబోయాడు. సుహాసిని పట్టుకుని అడ్డుకోక పోతే వాళ్ళిద్దరూ టికెట్లని గాలి కొదిలేసి పారిపోవాల్సొచ్చేదే ... వాళ్ళిద్దరితో ఉన్న మరో ఇద్దరు ఆడాళ్ళు ముందుకొచ్చి "ఇదేంటి సుహాసినీ, మీ ఆయనింత డేరింగ్ రాకెట్ ఎప్పుడయ్యారే'' గుసగుసలాడారు.

సుహాసిని మెల్లిగా వాళ్ళని పరిచయం చేస్తూ "ఆ రోజు బలాత్కరించడం అంతా నటనేననీ, వీళ్ళూ ప్లస్ వీళ్ళ గుడ్ వైవ్స్ తన బెస్ట్ ఫ్రెండ్సనీ, కేవలం మీలో షాక్ కల్గించడానికి నటించారనీ, తనే వాళ్ళని రిక్వెస్ట్ చేసిందనీ'' చెప్పగానే ముందు బోలెడు ఆశ్చర్యపోయి; ఆ తర్వాత మరింతగా ఆనంద పడిపోయి, వాళ్ళ చేతుల్ని షేక్ చేసి పారేసి, మన్మోమనకి 'క్షమాపణలు జాన్తానై' అనేసి కాఫీలు తెప్పించాడు.

—సినిమానుంచి తిరిగివస్తుంటే వాళ్ళు సుహాసినితో "మొత్తానికి సైకాలజీ లెక్చరర్‌వి కాస్త నీ మొగుణ్ణి హీరోని చేశావే'' అని చెవిలో హాస్యాలాడారు.

—చీకటి గొందిలో రిక్షా కూడా వద్దని షోగ్గా పెళ్ళాం భుజం మీద చెయ్యేసి, వేడి వేడి మిరపకాయ బజ్జీల్ని లాగించేస్తూ షోగ్గా నడక సాగించాడు చలపతిరావ్ యమ్మే!